


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
శుక్రవారం 20 ఫిబ్రవరి 2026



## ఆశయ సాధన వైపు

# సాగిపోండి..



- రైజ్ ఆసరాతో ఆర్థిక సాధికారత దిశగా దూసుకెళ్లండి
- ఔత్సాహిక మహిళలకు కారు డ్రైవింగ్ శిక్షణ
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ : ఆర్థిక సాధికారతను సొంతం చేసుకుంటూ మహిళలు తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు రైజ్ ఆసరాతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలోని రూరల్ ఇంక్యుబేషన్ స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ సెంటర్ (రైజ్) ఆధ్వర్యంలో రవాణా శాఖ సహకారంతో ఔత్సాహిక మహిళలకు కారు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఇప్పటికే రవాణా శాఖ నుంచి లెర్నింగ్ లైసెన్సు పొందిన మహిళలకు భవిష్యత్తులో సుస్థిర జీవనోపాధికి వీలుగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహిళలకు పూర్తిస్థాయిలో డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని..



లైసెన్సు పొందిన అనంతరం ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేస్తూ వాహనాలు సమకూర్చుకునేందుకు చేయూతనివ్వనున్నట్లు తెలిపారు. రైజ్ కేంద్రం ద్వారా నిరంతరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు మార్గదర్శిగా నిలుస్తోందన్నారు. స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలనుకునే మహిళలకు సరైన మార్గనిర్దేశంతో పాటు శిక్షణ, మార్కెటింగ్ సహకారం అందిస్తూ వారి ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా మార్చేందుకు రైజ్ కేంద్రం కీలకపాత్ర పోషిస్తోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏ.ఎన్.వి. నాంచారరావు, ఆర్‌టీవో ప్రవీణ్, బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మేనేజర్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదుర్రులో ఎస్సీ స్మశాన వాటిక స్థల కేటాయింపుపై

# కదిలిన యంత్రాంగం



- ఎస్సీ కులస్తులతో ఎమ్మార్వో సమావేశం
- త్వరితగతిన స్మశాన వాటికకు స్థలం కేటాయించేలా స్థల సేకరణ చేపడతామని హామీ
- ఎమ్మార్వోకు కృతజ్ఞతలు తెలిపిన గుమ్మడిదుర్రు గ్రామస్తులు 8లో

## ప్రశ్నోత్తరాల సమయం

# ప్రజలకు అర్థం కావాలి

- తెలుగు భాషా గౌరవాన్ని కాపాడాలి
- సభా మర్యాదలపై ప్రత్యేక చట్టం తీసుకురావాలి
- రాజధానిలో ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి 2
- స్పీకర్ రూలింగ్ కోరిన ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ : శాసనసభ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రులు ఇచ్చే సమాధానాలు సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ

## సీఎం చంద్రబాబు ఆశయ స్ఫూర్తితో..

# ఎంపీ కేశినేని శివనాథ్ ఆటో కార్మికులకు చేయూత

5

(మొదటిపేజీ తరువాయి)



## ప్రశ్నోత్తరాల సమయం ప్రజలకు అర్థం కావాలి

శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కోరారు. మంత్రులు "అవును, కాదు, ఉత్పన్నం కాదు" అని చెప్పే సమాధానాలు సభలో ఉన్న వారికి అర్థమైనప్పటికీ, టీవీల్లో చూసే ప్రేక్షకులకు ప్రశ్న ఏమిటో తెలియక అయోమయం నెలకొంటోందని, దీనిపై స్పీకర్ స్పష్టమైన రూలింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జీరో అవర్ లో సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రుల నుంచి సరైన స్పందన లేదా రిప్లైలు రావడం లేదని, దీనివల్ల తమ నియోజకవర్గ సమస్యల పరిష్కారంపై స్పష్టత కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానిలో మహనీయుల గుర్తింపు ఇచ్చేలా జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, రవీంద్రనాథ్ ఠాగూర్, బంకించంద్ర చటర్జీ వంటి ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ వ్యక్తులైన భోగరాజు పట్టాభి సీతారామయ్య, విశ్వనాథ సత్యనారాయణ వంటి సుమారు 30 నుండి 40 మంది ప్రముఖులను గుర్తించి, రాజధానిలోని పార్కులు లేదా ఇతర ప్రాంతాల వద్ద వారి విగ్రహాలను ప్రతిష్టించాలని విన్నవించారు. ఎన్.టి. రామారావు, పింగళి వెంకయ్యలకు భారతరత్న పురస్కారం దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. అలానే తెలుగు భాషా పరిరక్షణ, సభా మర్యాదలపై కాపాడాలని... శాసనసభలో సభ్యులను అకారణంగా దూషించడం, బూతులు తిట్టడం వంటి చర్యలను అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలుగు భాషను కాపాడటంలో భాగంగా గతంలో ప్రభుత్వం నిధులు కేటాయించడం అభినందనీయం అయినప్పటికీ, ఇటువంటి దూషణలు భాషా గౌరవాన్ని తగ్గిస్తున్నాయని, వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. సభ కేవలం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండాలి తప్ప, వ్యక్తిగత దూషణలకు తావుండకూడదని యార్లగడ్డ స్పష్టం చేశారు.

## 24 గంటల్లో అనంతబాబును ఎమ్మెల్సీ నుంచి తప్పించండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** డ్రైవర్ సుబ్రహ్మణ్యంను కిరాతకంగా హత్య చేసి, శవాన్ని డోర్ డెలివరీ చేసిన కేసులో సిట్ దర్యాప్తు సంస్థ అనంతబాబు భార్య లక్ష్మీ దుర్గ ను ఎ2 నిందితురాలిగా చేర్చి అనుబంధ అభియోగ పత్రం ఇచ్చినందున 24 గంటల్లో అనంతబాబును ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అల్టిమేటం ఇచ్చారు. గురువారం ఆయన గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు. గత ఐదేళ్ళ వైకాపా పాలనలో కనీవినీ ఎరుగని రీతిలో దళితులపై జరిగిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు జరిగాయని, తెలుగు గడ్డపై దళిత యువకుడి డోర్ డెలివరీతో నూరు పాపాలు పూర్తయ్యాయని చెప్పారు. ఎందుకు ఓడారో ఇప్పటికీ అర్థం కాని వైకాపా నాయకులు డోర్ డెలివరీ సంఘటనను మరిచిపోయి మాట్లాడుతున్నారని, ప్రజల్ని మభ్య పెట్టేందుకు ఈవిఎంల మోసం కథలను బంట్రోతులతో బుర్ర కథలుగా ప్రచారం చేస్తున్నారన్నారు. డోర్ డెలివరీ కి ప్రజా కోర్టులో శిక్ష కారణంగానే వైకాపాకు 11 సీట్లు వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వం ఎమ్మెల్సీ అనంత బాబును కాపాడేందుకు దర్యాప్తును తప్పు దోవ పట్టించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో సిట్ అధికారులు కేసు లోతుగా దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఇప్పటికీ నిందితులు న్యాయ స్థానాలను అడ్డు పెట్టుకొని ముందస్తు బెయిల్ పొందే ప్రయత్నాలు చేస్తున్నాట్లు ఆరోపించారు. జగన్ మీడియాలో ఏ పేజీ వెతికినా డ్రైవర్ సుబ్రహ్మణ్యం పేరు కానీ, డాక్టర్ సుధాకర్ పేరు కానీ కనిపించిందని, జగన్ తన నాలుగు గదుల ప్రెస్ మీట్ లలో కూడా పేర్లు ప్రస్థావించరని ధ్వజమెత్తారు. దళితుల మేనమామను నేనే అని చెప్పకునే జగన్ ను రాష్ట్రంలోని దళితులంతా కంసమామగా గుర్తించారని విమర్శించారు. బూతులు మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు కాపు టైగర్ అయితే, దళితుడిని డోర్ డెలివరీ చేసిన అనంతబాబు మాన్ ఈటర్ కాదా? అని ప్రశ్నించారు. అనంతబాబుపై పార్టీ పరమైన చర్యలు తీసుకొని దళితుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బాలకోటయ్య అభిప్రాయపడ్డారు. విలేకరుల సమావేశంలో అమరావతి బహుజన జెఎసి నాయకులు మామిడి సత్యం, దళిత నాయకులు పేరం భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ శౌర్యానికి నివాళి

### ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవం, విగ్రహావిష్కరణ






గురువారం సాయంత్రం 6.00 గంటల నుండి 8.15 గంటల వరకు విజయవాడలోని బీఆర్టీఎస్ రోడ్డులో శారద కాలేజీ సమీపంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవం, విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఛత్రపతి శివాజీ స్మారక సమితి విజయవాడ వారి ఆధ్వర్యంలో, చత్రపతి శివాజీ మహారాజ్ ట్రస్ట్ కన్వీనర్ నాగలింగం శివాజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు,వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, తాళాయపాలెం శైవ క్షేత్ర పీఠాధిపతి శివస్వామి, గౌరవ శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు, తాళాయపాలెం శైవ క్షేత్ర పీఠాధిపతి శివస్వామి, రాష్ట్ర స్వయంసేవ సంఘం విజయవాడ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోనేరు దుర్గాప్రసాద్, లాకా వెంగళరావు యాదవ్, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ శౌర్యం, ధైర్యం, పరిపాలనా దక్షత, స్వరాజ్య సాధనలో చూపిన అపార త్యాగస్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. గెరిల్లా యుద్ధతంత్రంతో శత్రువులను ఎదుర్కొని స్వరాజ్యాన్ని స్థాపించిన మహానేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. రైతుల పంటలను, ప్రజల ప్రాణాలను కాపాడే పరిపాలనను అందించిన శివాజీ మహారాజ్ సమసమాజ నిర్మాణానికి ఆదర్శమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతిభకు ప్రాధాన్యత ఇచ్చే నాయకత్వం నేటి భారత నిర్మాణానికి అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ భద్రత విషయంలో తీసుకున్న కఠిన నిర్ణయాలు, ఉగ్రవాద నిర్మూలనలో చేసిన చర్యలు దేశ సార్వభౌమత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పాయని తెలిపారు. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వంటి చర్యలు దేశ గౌరవాన్ని మరింత పెంచాయని పేర్కొన్నారు. "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" లక్ష్య సాధనలో శివాజీ మహారాజ్ ఆశయాలు ప్రేరణగా నిలుస్తున్నాయని, స్వరాజ్య విత్తనాలు నాటి మహానేత నాటగా, నేడు సురాజ్యంగా వికసిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, యువత, మహిళలు పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# సేంద్రియ మేళాకు పెద్దఎత్తున తరలిరండి

### రైతులు, ఔత్సాహికులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంలో సమష్టిగా భాగస్వాములవుదాం

### ఇటు రైతులు, అటు వినియోగదారులకు మేలు జరిగేలా ప్రభుత్వం కృషి

### రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్



**ఎ.కొండూరు, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** ఈ నెల 21న ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారీ స్థాయి సేంద్రియ మేళాకు రైతులు, ప్రకృతి వ్యవసాయ ఔత్సాహికులు పెద్దఎత్తున తరలిరావాలని.. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ పిలుపు నిచ్చారు. శనివారం ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో సేంద్రియ మేళా నిర్వహించనున్న నేపథ్యంలో ఇందుకు చేస్తున్న ఏర్పాట్లను గురువారం రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్.. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి సేంద్రియ సాగుకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని.. ఈ నేపథ్యంలో ప్రకృతిసాగులో రాష్ట్రాన్ని నెం.1గా నిలిపేందుకు, ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంలో ప్రతిఒక్కరం భాగస్వాములమవుదామన్నారు. చిన్నసన్నకారు రైతులకు ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పించి, సుస్థిర ఆదాయం వచ్చేలా చేయిపట్టి నడిపించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో సేంద్రియ మేళా సరికొత్త మైలురాయని పేర్కొన్నారు. తిరువూరు, మైలవరం నియోజకవర్గ ప్రజలు ఈ మేళాకు రావాలని సూచించారు. సేంద్రియ సాగుకు ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, అధిక దిగుబడులు సాధించేందుకు మెళకువలు.. ఇలా వివిధ అంశాలపై ఈ మేళాలో అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. అదేవిధంగా రైతులు తాము పండించిన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర లభించేందుకు ఉన్న వేదికలు, మార్కెటింగ్ లింకేజీలపై అవగాహన కల్పించేందుకు అందరికీ ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు ఈ నెల 22న ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో కూడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో సేంద్రియ సాగును వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు కలెక్టర్ లక్ష్మీశగారు మంచి కృషిచేస్తున్నట్లు రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ అన్నారు. కార్యక్రమంలో డీపీఎం వై.శంకర్ నాయక్, స్థానిక అధికారులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణారావుపాలెం సేంద్రియ మేళాకు పటిష్ట ఏర్పాట్లు





ఎ.కొండూరు, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ : ఈ నెల 21న ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో భారీస్థాయిలో జిల్లాస్థాయి సేంద్రియ మేళా నిర్వహించనున్నామని.. ఈ కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. గురువారం జేసీ ఇలక్కియ.. తిరువూరు ఆర్డీవో కె.మాధురితో కలిసి మేళా జరిగే ప్రాంతంలో ఏర్పాట్లపై సమన్వయ శాఖల అధికారులు, భాగస్వామ్య పక్షాలతో సమావేశమయ్యారు. శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, స్టాళ్ల ఏర్పాటు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన తదితరాలకు చేస్తున్న ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ రైతులు, వినియోగదారులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సేంద్రియ ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సేంద్రియ సాగుపై రైతులకు సామర్థ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం లక్ష్యంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ స్టాళ్లు ఉంటాయని, సేంద్రియ సాగుకు అవసరమైన ఉత్పాదితాలను కూడా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ రైతులు, వినియోగదారులు, సంస్థలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఈ నెల 22వ తేదీన విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ మైదానంలో ప్రకృతి వ్యవసాయ మేళాను నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఇలక్కియ తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం వై.శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న తాడిగడపలోని శ్రీ కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి.నరేష్ కుమార్**

విజయవాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.21.02.2026 శనివారం నాడు ఉదయం 09:00 గంటలకు పెనమలూరు నియోజకవర్గంలోని తాడిగడప–పోరంకి 100 అడుగుల రోడ్‌లో గల శ్రీ కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి.నరేష్ కుమార్ తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో కియా ఇండియా, ఎఫ్టానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, జోయాలుక్కాస్ ఇండియా లిమిటెడ్, హెటిరో ల్యాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, డామినోర్ ఇంటీరియర్స్, ఆస్ట్రాజెన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, బిగ్ సి మొబైల్స్, బజాజ్ క్యాపిటల్, సంతోష్ ఆటోమోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, జస్ట్ డయల్ లిమిటెడ్, ఎబిసిపాండా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి 16కు పైగా ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, పిజి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఫిబ్రవరి 21న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in వెబ్సైట్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమెలతో లేదా బయోడేటా ఫారంలతో పాటు ఆధార్, ఆధార్‌కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7981368429, 8885159008, 9676708041 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

### 21న అవనిగడ్డకు చాగంటి రాక



అవనిగడ్డ మేజర్ న్యూస్ : ప్రముఖ ప్రవచనకర్త, రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఈ నెల 21వ తేదీ అవనిగడ్డకు విచ్చేయనున్నారు. శనివారం సాయంత్రం 4గంటలకు స్థానిక గాంధీ క్షేత్రంలో ఎమ్మెల్యే, ఏపీ అసెంబ్లీ నైతిక విలువల కమిటీ చైర్మన్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తమ కుటుంబ సభ్యులతో కలిసి చాగంటి కోటేశ్వరరావుకు మండలి వెంకట కృష్ణారావు తెలుగు వైభవ పురస్కారం ప్రదానం చేయనున్నారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమణాలను తొలగింపు



విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షీరిన్ బేగం సూచనలతోవన్ ట్రాఫిక్ ఏ.సి.పి రామచంద్ర రావు స్వీయ పర్యవేక్షణలో వన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ.ఉమమహేశ్వర రావు వారి వారి సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గురువారం కాళేశ్వర రావు మార్కెట్, బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీసు నుండి తరపేట వరకు రోడ్డుకి ఇరువైపులా పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు, ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తున్న ఉన్న వివిధ రకాలైన షాపుల వస్తువులను తొలగించి, సదరు షాప్ ల యజమానులను పిలిచి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం అయినది. రోడ్డుమీద అడ్డదిడ్డంగా పెట్టి విక్రయిస్తున్న వివిధ రకమైన వస్తువులను తొలగించడం అయినది. ఇరువైపులా వివిధ రకాలైన దుకాణదారులు ద్విచక్ర వాహనాలను నిలుపుదల చేసి ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం ఏ విధంగా కలిగిస్తున్నారు అనేది ప్రత్యక్షంగా ఐరన్, ఎలక్ట్రికల్,, వివిధ రకాలైన స్పేర్ పార్ట్స్ షాపుల యొక్క యజమానులను పిలిపించి చూపించడం అయినది., వెస్ట్ బుకింగ్ రైల్వే స్టేషన్ వైపు నుండి కాన్వెంట్ రోడ్ వైపు వాహనాలు వన్ వే లో ద్విచక్ర వాహనదారులు రావడం వల్ల సాధారణ ప్రజలు, స్కూల్ కి వెళ్ళు విద్యార్థులకు ఇబ్బందులు ఎలా కలుగుతున్నాయో షాపుల యజమానులకు ప్రత్యక్షంగా చూపించడమైనది. తార పేట రోడ్డు వైపు నుండి బిఎస్ఎన్ఎల్ సెంటర్ వైపు వాహనాలు వన్ వే లో ద్విచక్ర వాహనదారులు రావడం వల్ల సాధారణ ప్రజలు, షాపుల యజమానులు వారు విక్రయించే వస్తువులు తీసుకొచ్చే క్రమంలో లోడింగ్, అన్లోడింగ్ సమయంలో కలిగే ఇబ్బందులు గురించి, అలాగే వస్తువులు కొనుగోలు చేయడానికి వచ్చే వ్యాపారస్తులకు ఇబ్బందులు ఎలా కలుగుతున్నాయో షాపుల యజమానులకు ప్రత్యక్షంగా చూపించడమైనది., సదర యజమానులు అందరిని పిలిచి వారి షాపుల ఎదుట పెట్టిన సామానులను వారికి చూపించి తొలగించడమైనది. బిఎస్ఎన్ఎల్ రోడ్డు కి తార పేట వైపు ఒక రెండు బారికేట్స్ ఏర్పాటు చేస్తామని, ఈ రోడ్డులో వన్ వే లో ద్విచక్ర వాహనాలు రాకుండా ఉండేందుకు మీ వంతు ప్రయత్నం చేయాలని తెలిపినారు. దీనికి సదరు వ్యాపారస్తులు సుముఖత వ్యక్తం చేశారు.

అలాగే రోడ్డుపైన వాహనాలను ప్రత్యామ్నాయ మార్గంలో రోడ్డు పక్కన ఒక మార్జిన్ లాంటిది ఏర్పాటు చేసి దానికి అనుగుణంగా వారానికి కొన్ని రోజులు ఒకవైపుగా, మరి కొన్ని రోజులు మరోవైపుగా వాహనాలను పార్కింగ్ చేయాలని, సాధ్యమైనంత వరకు ద్విచక్ర వాహనాలను సెల్లార్ పార్కింగ్ ఉన్నచోట పెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పోలీసు వారికి సహకరించి వ్యాపారం నిర్వహించాలని సదరు యజమానులందరి కి కౌన్సిల్ నిర్వహించడమైనది. ఈ యొక్క కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ ఓంకార్,ఆర్.ఎస్.ఐ శ్రీధర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా జెసిబి వాహనం నడిపి మనిషి మృతికి కారకుడైన డ్రైవర్ అరెస్టు




పామర్రు మేజర్ న్యూస్ : జాతీయ రహదారిపై అజాగ్రత్తగా వ్యతిరేక దిశలో వచ్చి మోటార్ సైకిలిస్ట్ మృతికి కారణమైన జెసిబి డ్రైవర్ ను అరెస్టు చేసినట్లు పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.శుభాకర్ తెలిపారు. గురువారం పామర్రు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈనెల13వ తేదీన మచిలీపట్నంకు చెందిన అల్లాబక్షు హీరో హోండా మోటార్ సైకిల్ పై విజయవాడ వెళుతుండగా రాంగ్ రూట్లో ఎదురుగా వచ్చి జెసిబి ఢీకొంది. ఈ ప్రమాదంలో అల్లాబక్షు అక్కడికక్కడే మృతి చెందాడు. విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారిపై పామర్రు వద్ద 14వ మైలురాయి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా రహదారిపై రాంగ్ రూట్లో రావటమే కాక నిర్లక్ష్యంగా, అతివేగంగా జెసిబి వాహనాన్ని నడిపి ప్రమాదానికి డ్రైవర్ కారకుడు అయ్యాడని సిఐ తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పామర్రు పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 46 / 2006 అండర్ సెక్షన్ 105 బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేశామన్నారు. కేసు తీవ్రత దృష్ట్యా సర్కిల్ ఇన్స్పెక్టర్ శుభాకర్ కేసు దర్యాప్తు చేసి ముద్దాయి అయిన జెసిబి డ్రైవర్ ఒరుసు దుర్గాప్రసాద్‌ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన నిందితుడిని గురువారం సాయంత్రం గుడివాడ కోర్టులో హాజరుపరుస్తున్నట్లు సిఐ శుభాకర్ తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ



మొవ్వ మేజర్ న్యూస్ : ఈనెల 23 నుంచి మార్చి 24వతేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం హాల్ టిక్కెట్లను కళాశాల ఇన్చార్జి ప్రధానాచార్యులు డాక్టర్ డి. సుధాకర్ రావు పంపిణీ చేశారు. ఈ పరీక్షలకు డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా నిమ్మకూరు కళాశాల అధ్యాపకులు ఆది విష్ణు కొనసాగుతారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో జనరల్ స్టూడెంట్స్ 98మంది, వృత్తి విద్య కోర్స్.విద్యార్థులు 60 మంది పరీక్షలకు హాజరవుతారని, రెండవ సంవత్సరం జనరల్ కోర్సులో 99 మంది ఒకేషనల్ కోర్సులు 76 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు డాక్టర్ సుధాకర రావు తెలిపారు.

## కౌన్సిల్ ఎజెండాపై మేయర్ రాయన భాగ్యలక్ష్మి సమీక్ష



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 21, 2026 న జరిగే కౌన్సిల్ ఎజెండా పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో గురువారం ఉదయం శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ఎజెండా, అడిషనల్ ఎజెండా ఉన్న ప్రతిపాదనలను శాఖాధిపతులతో చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలను అధికారులు అందరూ సహకరించాలని, ప్రజల కోసం విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఎ. రవీంద్రరావు, సెక్రటరీ ఇంచార్జి కె. ప్రభుదాస్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇ/సి పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి. శ్రీనివాస్, సామ్రాజ్యం, ప్రభాకర్, సురేఖ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, గోపాల నాయక్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నందం నాగరాజును సన్మానించిన కలెక్టర్ డీకే.బాలాజీ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : అంధత్వాన్ని జయించి గ్రూప్ – 2 పరీక్షల్లో విజేతగా నిలిచి ఏపీపీఎస్సీ హెచ్ఓడి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగం సాధించిన చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు సాలిపేటకు చెందిన నందం నాగరాజును కృష్ణ జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ గురువారం సన్మానించారు. గ్రూప్ 2 విజేతగా నిలిచి ఉద్యోగం సాధించటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ నాగరాజును అభినందించారు. కంటిచూపు కోల్పోయిన నాగరాజు విద్యాభ్యాసం ఎలా సాగించారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖ రరావు, నాగరాజు తల్లి వెంటేశ్వరమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారి సంరక్షణ, పోషణకు బాధ్యత వహించాలి



మచిలీపట్నం మేజర్ న్యూస్ : గురువారం కలెక్టరేట్లో ఛాంబర్లో దత్తత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న విశాఖపట్నంకి చెందిన గోపాల్ రఘు కుమార్, రాధిక మణి దంపతులకు కేంద్ర ప్రభుత్వ దత్తత అధీకృత సంస్థ కారా అనుమతి లభించటంతో చిన్నారిని వారికి దత్తత ఇవ్వటం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గన్నవరం మండలం బుద్ధవరం శిశుగృహంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారి ని దత్తతు ఇవ్వటం జరిగిందని తెలిపారు. అనంతరం దత్తతు తీసుకున్న దంపతులని అభినందించి ఇకపై చిన్నారి సంరక్షణ బాధ్యత పూర్తిగా వారిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ఎంఎన్ రాణి, కిషోర్, నోడల్ అధికారి భానుమతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి జనసేన శ్రీకాంత్ వితరణ



కొండపల్లి మేజర్ న్యూస్ : కొండపల్లి పట్టణంలో ఈ నెల 22న జరగనున్న శ్రీ పుట్లమ్మ, శ్రీ మారెమ్మ తల్లి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్ గురువారం 300 కిలోల బియ్యం, 25 కిలోల కందిపప్పు వితరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనాని పవన్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. శ్రీ పుట్లమ్మ, శ్రీ మారెమ్మ తల్లి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు సాంబమూర్తి, స్థానికులు పాల్గొన్నారు.

## కొండపల్లిలో ఆయుర్వేద హాస్పిటల్ శంకుస్థాపన పాల్గొన్న అక్కల గాంధీ చైర్మన్ చిట్టిబాబు





కొండపల్లి మేజర్ న్యూస్ : కొండపల్లిలో గురువారం మధ్యాహ్నం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గజరాజు చెరువు సమీపంలోని సచివాలయం వద్ద ఆయుర్వేద ఆసుపత్రి శంకుస్థాపన మహోత్సవంలో అనసేన ఇంచార్జి అక్కల గాంధీ, మున్సిపాలిటీ చైర్మన్ చిట్టిబాబుతో కలిసి పాల్గొన్నారు. ఆయుర్వేద హాస్పిటల్కి పర్మినెంట్ భవనం కొండపల్లి ప్రజల 15 సంవత్స రాల కల అటువంటి కల నెరవేర్చిన మా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్కి కొండపల్లి ప్రజల తరుపున మా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్ చైర్మన్ చుట్టగుదురు శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెరుకుమల్లి రాధికా, సీనియర్ నాయకులు కరిమికొండ బాలాజీ, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, చెరుకుమల్లి సురేష్ జనసేన అధ్యక్షులు కొండపల్లి మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచి కూటమి ప్రభుత్వ బడ్జెట్

### అసెంబ్లీలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ : అసెంబ్లీలో జరిగిన 2026–27 బడ్జెట్ చర్చలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కీలక ప్రసంగం చేశారు. ఈ బడ్జెట్ కేవలం ఆదాయ ఖర్చుల లెక్కల పత్రం మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తును బలోపేతం చేసే ప్రభుత్వ సంకల్పానికి ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక అభివృద్ధి అంటే ప్రజలకు లభించే అవకాశాల విస్తరణే నన్న నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ మాటలను ఈ సందర్భంగా ఆయన ఉటంకించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం 3,32,205 కోట్ల రూపాయల వ్యయంతో బడ్జెట్ను ప్రతిపాదించిందని, అందులో పెట్టుబడి వ్యయం కోసం రూ.53,915 కోట్లు కేటాయించడం గొప్ప విషయమని కొనియాడారు. గత బడ్జెట్ తో పోలిస్తే పెట్టుబడి వ్యయం 33% పెరిగిందని, ఇది భవిష్యత్తులో రాష్ట్రానికి సంపదను సృష్టించే పెట్టుబడి అని ఆయన స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యతలను విస్మరించి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందని విమర్శిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం మౌలిక సదుపాయాలైన రహదారులు, ఎనర్జీ, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుకు 6,000 కోట్లకు పైగా నిధులు కేటాయించడాన్ని స్వాగతిస్తూ, ఇది వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ఎంతగానో ఊతమిస్తుందని వెంకట్రావు పేర్కొన్నారు. అలాగే అమరావతిని కేవలం పరిపాలన కేంద్రంగానే కాకుండా, ప్రపంచ స్థాయి ఆర్థిక హబ్గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. సంపద సృష్టి కోసం 100 కోట్ల సీడ్ కార్పస్తో 'ఏపీ వెల్త్ ఫండ్' ఏర్పాటు చేయడం ఒక విప్లవాత్మక నిర్ణయమని ఆయన అభివర్ణించారు. విద్యుత్ రంగానికి 13,934 కోట్లు, విద్యా రంగానికి దాదాపు 35,000 కోట్లు, బడ్జెట్లో 10% కేటాయించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇదే క్రమంలో పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్షిప్ తప్పనిసరి చేస్తూ చట్టం తీసుకురావాలని ఆయన ప్రభుత్వానికి ఒక కీలక సూచన చేశారు. తన నియోజకవర్గానికి గతంలో ప్రాతినిధ్యం వహించిన ప్రముఖ నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య మాటలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. "అధికారం ఆశ ఉన్నవారికి ఇస్తే దోచుకుంటారు. అదే ఆశయం ఉన్నవారికి ఇస్తే అభివృద్ధి చేస్తారు" అని 1962లోనే సుందరయ్య ఈ సభలో చెప్పిన మాటలు నేటికీ అక్షర సత్యాలని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం కేవలం ఆశతో రాష్ట్రాన్ని దోచుకుందని విమర్శిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ఒక గొప్ప ఆశయంతో ఈ బడ్జెట్ను రూపొందించిందని యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు.

## హిందు సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘన నివాళి



ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ : కొండపల్లి మున్సిపాలిటీలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో ఛత్రపతి శివాజీ అభిమానులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిధులు బీజేపీ పార్టీ జిల్లా సెక్రటరీ మారాసు కృష్ణమోహన్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. హిందు ధర్మం కోసం ఆయన ఎంతో కృషి చేశారు, గోమాతలకు అండగా నిలబడి గోవధ నిషేధం విధించిన యోధుడు,గెరిల్లా యుద్ధ వీరుడు, మూడు సముద్రాల మధ్య ఉన్న భూభాగాన్ని పరిపాలించిన హిందూ సామ్రాట్, మొగులు సామ్రాజ్య పతనానికి కారకులు, మాత భవాని అమ్మ వారి ఉపాసకులు, అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో కాపు నాయకులు జనసేన మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుపల్లి సురేష్, కొండపల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్ ఎర్రంశెట్టి నాని, సక్షం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏవీఎస్ మూర్తి, ఆర్ఎస్ఎస్ మైలవరం ఇన్చార్జి సూరినీడి సూరజ్, బీజేపి మోర్చ జిల్లా కార్యదర్శి వల్లెం కృష్ణకుమారి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి సేనాపతి నాగమణి, మహిళ నాయకురాలు కరుకుమల్లిసత్యవతి, రామ్మో నాగేశ్వరావు, నక్కా రమేష్, రాయపూడి వెంకటరావు, లక్ష్మీనాయణ, బస్ స్టాండ్ రాధా, సతీష్, గణేష్, అభిమానులు పాల్గొన్నారు.

## ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్, చిక్స్ ఏర్పాటును అడ్డుకోవాలి



చల్లపల్లి మేజర్ న్యూస్ : చల్లపల్లి మండలం రామానగరంలోని శ్రీవెంకటేశ్వర పౌల్ట్రీ ఫారం కారణంగా స్థానికులకు ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయనీ, తీవ్ర దుర్గంధము, దుమ్ము, ఈగలతో అసౌకర్యానికి గురవుతున్నామని స్థానికులు చల్లపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ విజయరావుకు ఫిర్యాదు చేశారు. పౌల్ట్రీఫారం కారణంగా పడుతున్న ఇబ్బందులు వివరిస్తూ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల రెండవ తేదీన జిల్లా కలెక్టరు సంతకాలతో కూడిన ఫిర్యాదును అందించారు. జిల్లా కలెక్టర్, డీఎంహెచ్వల ఆదేశాలతో వైద్యశాఖ అధికారులు గురువారం విచారణకు వచ్చారు. పౌల్ట్రీఫారంలోకి విచారణకు వెళ్లి వచ్చిన వైద్యాధికారి జయరావుతో స్థానికులు భేటీ అయ్యారు. ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ద్వారా విడుదలయ్యే దుమ్ము గాలిలో కలవటంతో అది పీల్చటం కారణంగా రోగాల బారిన పడుతున్నామనీ, శబ్ద కాలుష్యం, మృతి చెందిన కోళ్లను ఖాళీప్రదేశంలో తగలబెట్టడం కారణంగా తీవ్ర దురందము, వాయు కాలుష్యం తలెత్తుతోందనారు. ఈగల సమస్యతో ప్రతి ఇంటికీ మెష్లు ఏర్పాటుచేసుకున్నా మెష్లలోంచి సన్నటి ఈకలు, ఈగలు, దుమ్ము ఇళ్లలోకి వస్తోందని తెలిపారు. యాజమాన్యం కొత్తగా పీడ్ మిక్సింగ్ ప్లాం టన్ను రోజుకు 50 టన్నుల కెపాసిటీకి విస్తరించే ఆలోచనలో ఉన్నారనీ, ప్లాంట్ను మరోచోటకు మార్చాలని అభ్యర్థించినా తమ విజ్ఞప్తులకు స్పందించలేదని చెప్పారు.

లేయర్ కోళ్లు కాకుండా కొత్తగా చిక్స్ పెద్దఎత్తున పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని ఆరోపించారు. సమీపంలో పాఠశాలలు ఉన్నాయనీ, ఈగలు, దుర్గంధము కారణంగా వారికీ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. బంధువులు ఇళ్లకు వచ్చే పరిస్థితి లేదనీ, శుభకార్యాలు ఇంటివద్ద చేసుకునేందుకు అవకాశం లేదన్నారు. తమ విజ్ఞప్తులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు వైద్యాధికారికి విజ్ఞప్తి చేశారు.



## ముగిసిన ప్రీ ఫైనల్ పరీక్షలు

మొవ్వ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో ఈనెల9వ తేది నుంచి ప్రారంభమైన పదవ తరగతి ప్రీ పబ్లిక్ పరీక్షలు గురువారంతో ముగిశాయి. మండల కేంద్రమైన మొవ్వ పిఎం శ్రీ శ్రీ ఎస్ఎంకె జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ప్రాచ్యోన్నత పాఠశాల, పెదముత్తేవి శ్రీ లక్ష్మీపతి స్వామి విద్యా విహార సంస్కృతోన్నత విద్యాలయం,కోసూరు, కాజ, నిడుమోలు,చినముత్తేవి, పెదసనగల్లు, భట్లపెనుమర్రు జిల్లా పరిషత్ పాఠశాలలో, నిడుమోలులో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించగా 455 మంది పరీక్షలకు హాజరైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

సీఎం చంద్రబాబు ఆశయ స్ఫూర్తితో..

# ఎంపీ కేశినేని శివనాథ్ ఆటో కార్మికులకు చేయూత



**మాజీ ఎమ్మెల్సీ టిడిపి ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా వెల్లడి**

**పశ్చిమ నియోజక వర్గం ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో ఆటోల పంపిణీ కార్యక్రమం**

**విజయవాడ మేజర్ న్యూస్ :** సమాజంలో పేదరికం నిర్మూలించాలన్న సీఎం చంద్రబాబు ఆశయ స్ఫూర్తితో ఎంపీ కేశినేని శివనాథ్ ఆటో కార్మికులకు అండగా నిలిచి చేయూత అందించేందుకు తన సొంత నిధులతో చేపట్టిన ఆటోల పంపిణీ కార్యక్రమం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా అన్నారు. పశ్చిమ నియోజకవర్గం వన్ టౌన్ గణపతిరావు రోడ్ లో గల ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఆటోల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో సితార జంక్షన్ లోని టి.ఎన్.టి.యు.సి అనుబంధ సంస్థ విజయదుర్గా గూడ్స్ ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ కి చెందిన ముగ్గురు కార్మికులకు మూడు ఆటోలు ఏర్పాటు చేశారు. ఈ ఆటోల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ టిడిపి ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఉమ్మడి కృష్ణాజిల్లాల గ్రంథాలయ చైర్మన్ ఎమ్.ఎస్. బేగ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా ఆటోలు పంపిణీ చేయటంతో పాటు జెండా ఊపి ఆటోలు ప్రారంభించారు. ఎంపి కేశినేని శివనాథ్ సహకారంతో ఏర్పాటు చేసిన మూడు ఆటోలను ఆటో కార్మికులు 44వ డివిజన్‌కి చెందిన తమ్ము పవన్ కుమార్, 45వ డివిజన్ కి చెందిన చింత వెంకట నారాయణ, ఎమ్.డి జాఫర్ భాష అందుకున్నారు. ఆటోలు ఇప్పించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్ కి ఆటో కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ టిడిపి ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న మాట్లాడుతూ పేద ఆటో కార్మికులకు ఉపాధి భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో మూడు ఆటోలను పంపిణీ చేశారన్నారు. రోజువారీ జీవనాధారం కోసం ఆటో నడిపే కార్మికులకు ఎంపీ కేశినేని శివనాథ్ అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఆయన అందించిన సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని, అదే స్ఫూర్తితో ఎంపీ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో తప్పు చేసినవారికి శిక్ష తప్పదని కూడా పేర్కొన్నారు. వైసిపి నాయకుడు అంబటి రాంబాబు చేసింది ముమ్మాటికి తప్పేనంటూ..తప్పు చేశాడు కాబట్టే రాజమండ్రి జైలుకి వెళ్లాడన్నారు. రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ, ఆటో కార్మికుల సంక్షేమం కోసం ఎంపీ తీసుకున్న ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు సమానంగా సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఉమ్మడి కృష్ణా జిల్లాల గ్రంథాలయ చైర్మన్ ఎమ్.ఎస్ బేగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, మాట్లాడుతూ, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా పేదలను ఆదుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇందువల్ల ఎంతో మందికి లబ్ధి చేకురుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి వెస్ట్ నియోజకవర్గ అధ్యక్షుడు మక్కిన భాస్కర్, వెస్ట్ నియోజకవర్గ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి చిల్లా వెంకటేష్, వెస్ట్ నియోజకవర్గ టి.ఎన్.టి.యు.సి ఉపాధ్యక్షురాలు యర్రంశెట్టి పద్మ కుమారి, వెస్ట్ నియోజకవర్గ టి.ఎన్.టి.యు.సి ఉపాధ్యక్షుడు కొనికి కొండయ్య, వెస్ట్ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పుల రాజు, ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణ రావు, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు పైడిమాల సుభాషిణి, బిసి సెల్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శివాజీ ముదిరాజ్, తమ్మిన శేఖర్, మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు ఖాజా మైనార్టీ సెల్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అన్సర్, అలీ ఐటిడిపి అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య, రమేష్, క్లస్టర్ ఇన్చర్జ్ కొప్పుల గంగాధర రెడ్డి, 37వ డివిజన్ ప్రెసిడెంట్ అమరా గోపాల కృష్ణా, 43వ డివిజన్ ప్రెసిడెంట్ రాంబాబు, 54వ డివిజన్ ప్రెసిడెంట్ షేక్ అజీజ్, 55వ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి జహిద్, నరేష్, 56వ డివిజన్ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 52వ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈగల సాంబశివ రావు, గోలి శ్రీనివాసరావు, 51వ డివిజన్ అధ్యక్షుడు కుంచం దుర్గారావు, 49వ డివిజన్ అధ్యక్షుడు బదుగు వెంకన్న, 45వ డివిజన్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభానీ, చల్లంరాజు సత్రం ట్రస్ట్ చైర్మన్ ముదికొండ శివాజీ, ఆర్యకటిక నాయకులు ఉమామహేశ్వరరావు, టిడిపి సీనియర్ ఎస్సీ సెల్ నాయకులు వడ్డాది రమణ, మల్లేశ్వరి, తెలుగు మహిళ నాయకులు భార్గవి, దుర్గ, ప్రియాంక, రా జేశ్వరి అనంత లక్ష్మీ, టిడిపి సీనియర్ నాయకులు సరుగుపల్లి రమేష్, పీతా బుజ్జి, పి.రాజామోహన్, ఎల్. కాంతారావు, నమ్మి భాను ప్రకాష్, టిడిపి నాయకులు మోదీ వెంకటరాజు, రాజగిరి అశోక్, శ్రీను, నజీబ్ బడేషా, షేక్ గౌస్, పట్నాల హరిబాబు, సి.హెచ్. వెం కటేశ్వరరావు, ఎమ్.మోహన రావు, భక్తవత్సలంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మోపిదేవి దేవస్థానంలో లైసెన్సుల బహిరంగ వేలం

**పారదర్శకంగా వేలం ప్రక్రియ**

**డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామవరప్రసాదరావు**



**మోపిదేవి మేజర్ న్యూస్ :** స్వయంభూ శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానములో ఏడాది కాలానికి వివిధ కేటగిరీలకు సంబంధించిన లైసెన్సుల మంజూరుకు సీల్డ్ టెండర్ బహిరంగ వేలంపాట జరిగింది. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వాహన పార్కింగ్ రుసుము వసూలు హక్కుల ద్వారా రూ.18,11,400 కొబ్బరి చెక్కలు పోగుచేసుకునే హక్కు వేలం ద్వారా రూ.16,56,000, పాదరక్షలు పోగు చేసుకునే హక్కు ద్వారా రూ.9,57,000, క్లోక్ రూమ్ హక్కు వేలం ద్వారా రూ.12,14,222లు ఆదాయం లభించింది. భక్తులచే సమర్పించబడిన పంచెలు, చీరలు పోగుచేసుకునే హక్కు వేలం ద్వారా రూ.6,29,039 ఆదాయం లభించింది. సంచార ఫోటోలు తీసుకునే హక్కు ద్వారా రూ.2,15,000లు ఆదాయం లభించింది. అన్నదానానికి పెరుగు సరఫరా, పశువుల దాణా సరఫరా, స్టేషనరీ సరఫరా, సీసీ కెమెరాల రిపేర్, సర్వీస్, భక్తులకు చెవికుట్టి, చెవి ప్రోగులు విక్రయం, అన్నదానానికి అరటి ఆకుల సరఫరా, పూజల కోసం ఆవుపాలు సరఫరా హక్కులకు టెండర్ విధానంలో వేలం నిర్వహించారు. షామియానా & పెండాల్స్ సరఫరా, ఖాళీ పెరుగు డబ్బాలు కొనుగోలు, ఎలక్ట్రికల్ వస్తువుల సరఫరా, వెదురు వాసాలు, సరుగు బాదులు ఉన్నవి ఉన్నట్లుగా తీసుకుపోయే హక్కులకు వేలం నిర్వహించారు. టెండర్, వేలంపాట ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించినట్లు డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భోగిరెడ్డిపల్లి వేణుగోపాల స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్.అరుణ, ఆలయ సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పాటదారులు పాల్గొన్నారు.



## రామాలయ ప్రతిష్ట గోడపత్రిక ఆవిష్కరించిన మంత్రి

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడంకి గ్రామంలో నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నూతన ప్రతిష్టా మహోత్సవాల గోడ పత్రికలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆవిష్కరించారు. గురువారం సచివాలయంలోని మంత్రి చాంబర్లో ఆలయ కమిటీ ప్రతినిధులు మంత్రిని కలిసి ఈనెల 24, 25, 26 తేదీలలో జరుగనున్న ఆలయ ప్రతిష్టా మహోత్సవాల్లో పాల్గొనవలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గోడ పత్రికలను ఒక మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. గ్రామస్తులు సమిష్టిగా విరాళాలు సేకరించి ఆలయం నిర్మించుకోవడం అభినందనీయమని పేర్కొంటూ తప్పనిసరిగా ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొంటూ, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనను అలవర్చుకుని సన్మార్గంలో నడుచుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రఘుబాబు, పామర్తి శివ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రంజాన్ ఉపవాస దీక్షలు



**మొవ్వ మేజర్ న్యూస్ :** పాల్గుణ మాసంలోని శుద్ధ విదియ ఈనెల 18వ తేదీ రాత్రి నెలవంక దర్శనం ఇవ్వటంతో ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభించారు. దీనిలో భాగంగాపెదపూడి మసీదులో రాత్రి నిర్వహించిన నమాజులతో ముస్లిం సోదరులు ఈ వేడుకలకు శ్రీకారం చుట్టారు. మొవ్వ మండలంలోని పెదపూడి తో పాటు భట్లపెనుమర్రు, నిడుమోలు, కాజ, కోసూరుతురకపాలెం, మొవ్వ మసీదులలో రంజాన్ వేడుకల నిబంధనల ప్రకారం నమాజులు, ఉపవాస దీక్షలు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా మండలంలోని అన్ని మసీదుల్లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ దీక్షలను చేపట్టారు.

## చేనేత గర్జనను విజయవంతం చేయండి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో చేనేత కార్మికుల దీనస్థితిని ప్రభుత్వం దృష్టిలోకి తీసుకెళ్లాలని, చేనేతలందరూ చేనేత గర్జనను విజయవంతం చేయాలని రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అందె జగదీష్ గురువారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఉపాధి లేక, ఆకలి చావులు దాపరించాయన్నారు. గత ప్రభుత్వం నేతన్న నేస్తంతో చేనేత కార్మికుల సంక్షేమాన్ని సరిపెట్టింది అందువల్ల చేనేత సహకార సంఘాలు నిర్వీర్యమై కార్మికులు ఉపాధి కోల్పోయారు. రంగు, రసాయనాలు, నూలు, సిల్క్, ధరలు నియంత్రణ లేకుండా ఉత్పత్తులు ఆదరణ కోల్పోయే పరిస్థితి ఉందని, కేంద్ర ప్రభుత్వం చేనేత పై 18 పర్సెంట్ జిఎస్టి విధించి వృత్తినడ్డి విరిచింది కేంద్ర బడ్జెట్లో 29 రాష్ట్రాలకు కలిపి చేనేత బడ్జెట్ 200 కోట్ల రూ" లు ప్రతిపాదించడం దుర్మార్గం అన్నారు.. రాష్ట్ర చేనేత అభివృద్ధి సంఘం ఆప్కో పూర్తిగా నిర్వీ ర్యమై సంవత్సర కాలంగా చేనేత సంఘాల వద్ద ప్రొక్యూర్మెంట్ చేయకపో వడం పాత బాకీలు చెల్లించకపోవడం జరుగుతుందన్నారు. మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు అందె సూర్య భవాని, జంజనం రామ్మోహనావు, ఉడత చిత్రరంజన్ సాయి, తుమ్మలచెర్ల అరుణ, కృష్ణవేణి, సావిత్రి, వీర వెంకటేశ్వరమ్మ నందం సుబ్బమ్మ, ఉట్ల లక్ష్మి, తుమ్మలచెర్ల కోటేశ్వర, దివి రత్నకుమారి పొత్తూరి లక్ష్మి, వెంకటేశ్వరమ్మ, చేనేత కార్మికులు పాల్గొన్నారు.



## మినుము పంట పై రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం కృష్ణా జిల్లాలోని ఏడు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలలో మినుము పంటను క్షేత్ర సందర్శనలు చేశామని కెవికె సమన్వయకర్త డాక్టర్ సుధారాణి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆలస్యంగా మినుములు వేసుకున్న క్షేత్రాలలో పొగ మంచు నేపధ్యంలో బూడిద తెగులు ఆశించి నష్టాన్ని కలుగజేస్తుంది. తెగులు నివారణ కొరకు మైక్లోబ్యు టానిల్ 1.0 గ్రా. లేదా డైఫెన్ కొనజోల్ 1.0 మి. లీ లేదా హెక్సాకోనాజోల్ 2.0 మి.లీ లేదా ప్రోపికోనాజోల్ 1.0 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి 10 15 రోజుల వ్యవధిలో అవసరాన్ని బట్టి మందులను మార్చి పిచికారి చేసుకోవాలన్నారు. ఆమెతో పాటు సస్యరక్షణ శాస్త్రవేత్త డా.రేవతి పాల్గొన్నారు.

## విటమిక్స్ పనులు పరిశీలించిన ఆర్అండ్ బీ డీఈ




**ఘంటసాల, మేజర్ న్యూస్ :** రామానగరం – కొడాలి వయా ఘంటసాల ప్రధాన రహదారి నిర్మాణ పనులను అవనిగడ్డ డివిజన్ ఆర్ అండ్ బీ డీఈ ఎం.రమేష్ పరిశీలించారు. మండల పరిధిలోని ఘంటసాలపాలెం వద్ద విటమిక్స్ మెకడమ్ (డబ్ల్యూఎంఎం) లేయర్ పనుల నాణ్యతను డీఈ రమేష్ తనఖీ చేశారు. రోడ్డు వేస్తున్న సిబ్బందికి, కార్మికులకు సూచనలు, సలహాలు అందించారు. ఆర్ అండ్ బీ డీఈ రమేష్ మాట్లాడుతూ రామానగరం – కొడాలి వయా ఘంటసాల గ్రామాల మధ్య రూ.5 కోట్లతో 4 కి.మీ. రోడ్డును 7 మీటర్ల వెడల్పుతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డును నాణ్యత ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు చెప్పారు.బీటీ రోడ్డు నిర్మాణానికి సుమారు నెల రోజులు పడుతుందని సాధ్యమైనంత వరకు సకాలంలో రోడ్డు నిర్మాణం చేయించేందుకు కృషి చేస్తున్నట్లు ఆర్ అండ్ బీ డీఈ రమేష్ తెలియజేశారు.

## స్వర్గీయ మండలికి గ్రామీణ వైద్యుల ఘన నివాళి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ ప్రజలతో మమేకమైన నాయకుడు మండలి వెంకట కృష్ణారావు అని దివిసీమ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కేవిఎల్ కోటేశ్వరరావు అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ, దివిసీమ పునర్నిర్మాత, తెలుగు భాష అభివృద్ధి ప్రదాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం స్థానిక వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి అవనిగడ్డ నియోజకవర్గ గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు కోటేశ్వరరావు, నాయకులు టీపీ కొండలరావు, దూళిపూడి శ్రీనివాసరావు, ఆర్.వీ.ఎస్.ప్రసాదరావు, బీ.భావన్నారాయణ, బండే వెంకటేశ్వరరావు, కే.పేరేశ్వరరావు, ఏ.తులసీకృష్ణ, ఎంవీ శ్రీనివాసరావు, ఎన్.వెంకటేశ్వరరావు, పీ.రవీంద్ర, వెంకటరమణ, వెంకటేశ్వరరావు, నాగలక్ష్మి, బీ.గణపతి, యువకిషోర్, ఎన్.నరసింహారావు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

## మైనర్ బాలికను మోసం చేసిన నిందితుడికి ఫోక్సో కోర్ట్ 10 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష...

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** మైనర్ బాలికను ప్రేమించానని నమ్మించి అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ.1,000/- రూపాయలు జరిమానా విధించిన పోక్సో కోర్ట్ జడ్జ్ వేల్పుల భవాని కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలో చిట్టీనగర్ లో నివసించు ఫిర్యాది కుమార్తె ( మైనర్ బాలిక (15 సం)ను ప్రేమించాను, పెళ్ళి చేసుకుంటాను అని నమ్మించి అత్యాచారం చేసిన వించిపేట ఏరియాకు చెందిన ముద్దాయి పెద్ది శుభాకర్ (సుబ్బు)19 సం.దీనిపై కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాలిక తల్లి. ఫిర్యాది ఇచిన ఫిర్యదుపై పోక్సో కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేసిన కొత్త పేట పోలీస్ వారు.దర్యాప్తు అనంతరము ది.11.05.2018 తెదిన వించిపేట ఏరియాకు చెందిన ముద్దాయి పెద్ది శుభాకర్ ( సుబ్బు )ను అదుపులో తీసుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచారు. అనంతరం చార్జిషీట్ ఫైల్ చేసిన అప్పటి కొత్త పేట సి.ఐ.జే.మురళి కృష్ణ,విచారణ అనంతరము నిందితుని పై నేరం రుజువైనందున, ది.19.02 2026 తేదీన నిందితుడికి 10 సంవత్సరముల కఠిన కారాకార శిక్ష, 1,000 రూపాయలు జరిమానా విధించిన విజయవాడ ఫోక్సో కోర్టు జడ్జి వేల్పుల భవాని.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడ్డం రాజేశ్వరరావు, సీఎంఎస్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్ రావు, కొత్తపేట ఇన్స్పెక్టర్ చిన్న కొండల రావు,, సి ఎం ఎస్ సిబ్బంది పర్యవేక్షణలో మొత్తం 10 మంది సాక్షులను విచారించడం జరిగింది.

# ఖజానా ఉద్యోగులకు పదోన్నతుల కల్పనకు కృషి




**విజయవాడ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విభాగాలన్నింటితో అనుసంధానంగా ఉంటూ కీలకమైన సేవలందిస్తున్న ఖజానా శాఖ ఉద్యోగులు, అధికారుల పదోన్నతుల విషయంలో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ కృషిచేస్తుందని ఏపీ ఎన్‌జీజీవో అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ట్రెజరీస్ & అకౌంట్స్ గజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు గురువారం విజయవాడలోని ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ భవన్‌లో నిర్వహించారు. రాష్ట్ర సంఘ నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో అత్యంత కీలమైంది ఖజానా శాఖ అని అన్నారు. ఖజానా శాఖ ద్వారా కీలకమైన సేవలందిస్తూ పారదర్శకమైన పాలన అందించడంలో ప్రభుత్వానికి సహకరిస్తున్న అధికారులు, ఉద్యోగులు పదోన్నతుల విషయంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని.. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. నూతన కార్యవర్గం ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు సంఘ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.

### ఆంధ్రప్రదేశ్ ట్రెజరీస్ & అకౌంట్స్ గజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గం

విజయవాడ గాంధీనగర్‌లోని ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ భవనంలో గురువారం నిర్వహించిన రాష్ట్ర సంఘ ఎన్నికల్లో కార్యవర్గంలో ఒక్కో పోస్టుకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులుగా పెనుమాక రాజు (ఏఏవో, డీజీపీ కార్యాలయం, మంగళగిరి), సహాధ్యక్షులుగా పి.శంకర్ (ఏటీవో, అనకాపల్లి), ప్రధాన కార్యదర్శిగా కె.ఉదయ్ (జేఏవో, సీఎఫ్ఎంఎస్, మంగళగిరి), కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎ.ఫణీంద్రరాజు (ఏటీవో, గుంటూరు), కోశాధికారిగా ఎం.మంజునాథ్ (జేఏవో, మంగళగిరి), కార్యదర్శులుగా ఎం.వల్లీదేవి (ఏఏవో, విజయవాడ), ఎం.రెడ్డప్పరెడ్డి (జేఏవో, మంగళగిరి), కె.శ్రీనివాసరావు (ఏఏవో, విజయనగరం), వి.రఘురాములు (జేఏవో, విజయవాడ), ఈసీ మెంబర్లుగా డీఎన్వీ సవిత (ఏఎఫ్‌వో, కర్నూలు), ఎస్.సునీత (ఏఏవో, అమరావతి), బి.నాసారెడ్డి (జేఏవో, విజయవాడ), వి.షకీలా (ఏఏవో, గుంటూరు)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ వైజే యేసుదాసు ప్రకటించారు. నూతన అధ్యక్షులు పెనుమాక రాజు మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారుల సమష్టి ప్రయోజనాల కోసం పనిచేస్తామని, పదోన్నతుల విషయంలో ఆర్థిక శాఖ అధికారులతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కె.ఉదయ్ మాట్లాడుతూ శాఖాపరమైన అభివృద్ధి కోసం కృషిచేస్తామని, ఏటీవోలు–ఏడీ, ఏడీ–డీడీ, డీడీ–జేడీ పదోన్నతుల విషయంలో రాజీలేని కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి 26 జిల్లాల నుండి గజిటెడ్ అధికారులు హాజరై ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రంలో ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీ రమణ హాజరై వివిధ జిల్లాల నుంచి హాజరైన ఖజానా శాఖ అధికారులు, ఉద్యోగులు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు. అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా టి.సత్యనారాయణ, అబ్జర్వర్ గా సుబ్రహ్మణ్యం వ్యవహరించారు.




### అల్ట్రా-తక్కువ కార్బన్ ఫుట్‌ప్రింట్‌తో..

# వృత్తాకార అల్యూమినియం ఉత్పత్తిని ముందుకు తీసుకువెళ్తున్న రుసల్

RUSAL

**విజయవాడ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** తక్కువ-కార్బన్ అల్యూమినియం లో ప్రపం చ అగ్రగామి అయిన రుసల్, దాని అలావ్ ఇనెర్టా కార్యక్రమం కింద ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది, 75% వరకు రీసైకిల్ చేయబడిన కంటెంట్‌తో అల్యూమిని యం ఉత్పత్తులను విజయవంతంగా ఉత్పత్తి చేస్తోంది. అలావ్ ఇనెర్టా ను టన్ను అల్యూమినియంకు 3 టన్నుల సిఓఇ కంటే తక్కువ పూర్తి-స్కోప్ కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను కొనసాగిస్తోంది – ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యల్పమైనది. పనితీరు, నాణ్యత లేదా వాణిజ్య సాధ్యతతో రాజీ పడకుండా అధిక రీసైకిల్ చేయబడిన కంటెంట్‌ను స్థాయిలో పారిశ్రామికీకరించవచ్చో ఈ విజయం ప్రదర్శిస్తుంది. పునరుత్పాదక జలశక్తి, యాజమాన్య జడ యానోడ్ సాంకేతికతను ఉపయోగించి ఉత్పత్తి చేయబడిన తక్కువ-కార్బన్ ప్రాథమిక లోహంతో రీసైకిల్ చేయబడిన అల్యూమినియంను కలపడం ద్వారా, రుసల్ విలువ గొలుసు అంతటా ఉద్గారాలను గణనీయంగా తగ్గించే ఆచరణాత్మక, వృత్తాకార ఉత్పత్తి నమూనాను అభివృద్ధి చేస్తోంది. ఈ మైలురాయి యొక్క కీలక ఫలితం ఏమిటంటే, రీసైకిల్ చేయబడిన పదార్థం, అలావ్ ఇనెర్టా – రుసల్ యొక్క అల్ట్రా-తక్కువ-కార్బన్ అల్యూమినియం – మిశ్రమం నుండి తయారు చేయబడిన అల్యూమినియం రోలింగ్ స్లాబ్‌ల ఉత్పత్తి ఇప్పుడు తక్కువ-కార్బన్ పానీయాల డబ్బాల తయారీకి సరఫరా చేయబడుతోంది. ప్రతి డబ్బా అలావ్ లేబుల్‌ను కలిగి ఉంది, దాని పర్యావరణ పాదముద్ర యొక్క పారదర్శకత, జాడను నిర్ధారిస్తుంది. భారతదేశం యొక్క అల్యూమినియం పానీయాల డబ్బా, ప్యాకేజింగ్ విభాగం క్రమంగా విస్తరిస్తోంది, పెరుగుతున్న పట్టణ వినియోగం, ఎఫ్ఎంసిజి, సిద్ధంగా ఉన్న పానీయాల వర్గాలలో పెరుగుదల, పరిశుభ్రత, తేలికైన ప్యాకేజింగ్, పునర్వినియోగపరచదగిన వాటిపై పెరుగుతున్న ప్రాధాన్యత కారణంగా ఇది జరుగుతోంది. అల్యూమినియం డబ్బాలు భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న స్థిరత్వం, వ్యర్థ-నిర్వహణ ప్రాధాన్యతలకు అనుగుణంగా అత్యంత పునర్వినియోగపరచదగిన, పరిశుభ్రమైన ప్యాకేజింగ్ పరిష్కారంగా గుర్తింపు పొందుతున్నాయి. అల్యూమినియం అనంతంగా పునర్వినియోగపరచదగినదిగా ఉండటంతో, స్క్రాప్, పునర్వినియోగించబడిన కంటెంట్‌ను గణనీయంగా పెంచే సామర్థ్యం భారతదేశ వృత్తాకార ఆర్థిక ఆశయాలకు బలమైన సామర్థ్యాన్ని అందిస్తుంది. రీసైకిల్ చేయబడిన అల్యూమినియం, స్క్రాప్ వినియోగాన్ని క్రమపద్ధతిలో ఎలా స్కేల్ చేయవచ్చో రుసల్ అనుభవం ప్రదర్శిస్తుంది, భారతీయ రీసైక్లర్లు, కన్వర్టర్లు, దిగువ తయారీదారులు ఇంటిగ్రేటెడ్ వృత్తాకార విలువ గొలుసులలో పాల్గొనడానికి అవకాశాలను సృష్టిస్తుంది. ఈ అభివృద్ధిపై వ్యాఖ్యానిస్తూ, రుసల్ ప్రాంతీయ అమ్మకాల అధిపతి రోమన్ బోరిసోవ్ ఇలా అన్నారు: "రుసల్ లో, స్థిరత్వం అనేది ఒక భావన కాదు – ఇది ఒక కార్యాచరణ వాస్తవికత. తక్కువ కార్బన్ తీవ్రతను స్థిరంగా కొనసాగిస్తూ స్క్రాప్ ప్రమేయం, రీసైకిల్ కంటెంట్‌ను పెంచడంలో మేము లోతైన నైపుణ్యాన్ని నిర్మించుకున్నాము. అల్యూమినియంలో వృత్తాకార ఆర్థిక నమూనాలు స్కేలబుల్, కొలవగలవి, వాణిజ్యపరంగా లాభదాయకమైనవని ఈ అనుభవం చూపిస్తుంది. భారతదేశం రీసైక్లింగ్, స్థిరమైన ప్యాకేజింగ్, వనరుల సామర్థ్యంపై తన దృష్టిని బలోపేతం చేస్తున్నందున, మా విధానం మార్కెట్‌కు సంబంధిత బెంచ్‌మార్క్‌గా ఉపయోగపడుతుందని మేము విశ్వసిస్తున్నాము." భారతదేశం తన తయారీ, ప్యాకేజింగ్, మొబిలిటీ, మౌలిక సదుపాయాల రంగాలను విస్తరిస్తూనే ఉన్నందున, తక్కువ-కార్బన్, పునర్వినియోగపరచదగిన పదార్థాలకు డిమాండ్ బాగా పెరుగుతుందని భావిస్తున్నారు. అధిక రీసైకిల్ కంటెంట్, అల్ట్రా-తక్కువ కార్బన్ తీవ్రత కలిగిన అల్యూమినియం కార్పొరేట్ నికర-సున్నా నిబద్ధతలు, జాతీయ వాతావరణ లక్ష్యాలు, బలమైన దేశీయ రీసైక్లింగ్ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి ఎలా మద్దతు ఇస్తుందో రుసల్ యొక్క మైలురాయి హైలైట్ చేస్తుంది.

# పశు వికాస్ డే ద్వారా సర్వోత్తంసేవలో ముందంజలో ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్





**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ ఎన్బీఎఫ్సీల్లో ఒకటైన ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్, పశువుల సంక్షేమం, గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం పశు వికాస్ దినోత్సవం (పీవీడి) 8వ ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 'సర్వోత్తమ సేవ: పశు, పరివార్ ఔర్ ప్రగతి' అనే ఇతివృత్తంతో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం, పశువుల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు, స్థిరమైన పురోగతిని బలోపేతం చేయడం ద్వారా సమగ్ర గ్రామీణ అభివృద్ధికి సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించింది. 2014లో ప్రారంభించబడిన పశు వికాస్ దినోత్సవం, ఉచిత పశువైద్య సేవలు, నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందించడం ద్వారా పశువుల యజమానుల కీలకమైన ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీరుస్తుంది. గత కొద్ది సంవత్సరాలుగా, ఈ కార్యక్రమం దేశంలోనే అతిపెద్ద ఒకరోజు పశువుల సంక్షేమ కార్యక్రమాలలో ఒకటిగా అభివృద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో, పశు వికాస్ దినోత్సవం 47 ప్రదేశాలలో నిర్వహించబడింది. మొత్తం మీద 8,350కి పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించింది, 2,300కి పైగా గృహాలకు ప్రయోజనం చేకూర్చిందని ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ రవి నారాయణన్ పేర్కొన్నారు.

## జెడ్పీ నిధులతో మైక్రో వాటర్ ఫిల్టర్ల నిర్మాణ పనులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలం లోని శేరీ దగ్గు మిల్లి గ్రామ పంచాయితి శివారు తాడిచర్ల గ్రామం లోని మంచినీటి పథకం వద్ద జిల్లా పరిషత్ నిధులు రూ.3లక్షలతో మైక్రో వాటర్ ఫిల్టర్ల పనులను నిర్వహిస్తున్నారు. గురువారం ఆ గ్రామ సర్పంచ్ జన్ను లక్ష్మీరాణి ఈ నిర్మాణ పనులను పరిశీలించారు.

## సహకార ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**మొవ్వ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గత నెల రోజులు నుండి వివిధ రూపాల్లో ఆందోళన చేస్తూ ఈనెల 16 వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న సహకార ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామీణ ప్రాంతంలో చిన్న,సన్న కారు రైతులకు ఇబ్బందులను తొలగించాలని, రైతాంగ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సహకార ఉద్యోగుల న్యాయ మైన సమస్యలను పరిష్కరించి, నిరవధిక సమ్మెను విరమించి విధుల్లో చేరేటట్లు కృషి చేయాలని సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం. నారాయణరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత నెల రోజుల నుంచి రాష్ట్రంలో ఉన్న సహకార ఉద్యోగులు వేలాదిమంది వివిధ రూపాల్లో నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని ఇప్పటికైనా సంబంధిత మంత్రి, అధికారులు, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, తక్షణం సహకార సంఘాల ఉద్యోగుల యొక్క న్యాయమైన సమస్యలను పరిష్కార దిశగా కృషి చేయాలని నారాయణరావు డిమాండ్ చేశారు.

## పాత ఎడ్లంక దీవి కోత సమస్యను పరిష్కరించాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో కీలక సమస్యగా తమను క్షోభకు గురి చేస్తున్న పాత ఎడ్లంక దీవి కోత సమస్యను పరిష్కరించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్ అవర్ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పాత ఎడ్లంక దీవి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. కృష్ణానది సముద్రంలో కలిసే ప్రాంతమైన తమ నియోజకవర్గంలో నదిలో ఏర్పడిన అనేక దీవుల్లో ఒక దీవి అయిన పాత ఎడ్లంక తీవ్ర స్థాయిలో కోతకు గురవుతోందని తెలిపారు. గత ప్రభుత్వం పాత ఎడ్లంక దీవి పరిరక్షణకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. గతంలో భారీ వరదలు వచ్చినా పాత ఎడ్లంకకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదన్నారు. అయితే గత వైసిపి హయాంలో విచ్చలవిడిగా సాగిన ఇసుక తవ్వకాలు, కృష్ణానది ప్రవాహ గతిలో మార్పు రావటంతో పాత ఎడ్లంక దీవి కోత తీవ్రత పెరిగిం దన్నారు. 2023-24లో వచ్చిన వరదలకు పాత ఎడ్లంక దీవిలో 15ఇళ్ళు, 300 ఎకరాలు భూమి కృష్ణానదిలో కలిసిపోయాయన్నారు. తాజాగా మరో 48 గృహాలు నదిలో కలిసిపోయేందుకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో పాత ఎడ్లంక దీవిని పరిరక్షించవలసిన అవసరం ఉందన్నారు. లేకుంటే గ్రామం మొత్తం కృష్ణా నదిలో కలిసిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. తక్షణమే పాత ఎడ్లంక దీవి గ్రామ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రా మానాయుడు మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారానికి 2025 అక్టోబరులో జల వదరుల శాఖ ఎస్ఈ, ఆర్డీఓ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టరులతో త్రిమెన్ కమిటీ ఏర్పాటు చేసి సమస్యను అధ్యయనం చేసి మూడు పరిష్కార మార్గాలు సూచించినట్లు తెలిపారు. పాత ఎడ్లంక దీవిలో ఉన్న 257 కుటుం బాలకు సురక్షిత ప్రాంతానికి తరలించి పక్కా గృహాలు నిర్మించే ప్రతిపాదనను నివాసితులు తిరస్కరించారని తెలిపారు. మరో ప్రతిపాదనగా ఎడ్లంకలో అప్రూవ్డ్ లే-ఔటులో నివేశన స్థలాలు గృహాలు మంజూరు చేసే ఆలోచన ఉందన్నారు. ఈ రెండు ప్రతిపాదనలు కానీ పక్షంలో పాత ఎడ్లంక దీవి కోత సమస్య పరిష్కారానికి రూ.50 కోట్లతో చుట్టూ గ్యాబింగ్ వాల్ నిర్మించి రక్షణ కల్పించేందుకు ప్రతిపాదన మేరకు అంచనాలు రూపొందించామని తెలిపారు. ఇది ప్రస్తుతం సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ వద్ద పెండింగులో ఉందన్నారు. ఆర్థిక శాఖ ఆమోదం రావాల్సి ఉందన్నారు.

# మోడల్ సమాఖ్యలకు వ్యాపారాభివృద్ధి ప్రణాళిక



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ ఫిబ్రవరి 19 :** మోడల్ మండల సమాఖ్యలకు వ్యాపార అభివద్ధి ప్రణాళిక తయారు చేయడంపై గుడ్లవల్లేరు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు. మోడల్ మండల సమాఖ్యల వ్యాపార అభివద్ధి ప్రణాళిక తయారు చేయడంపై ఎనిమిది మండలాలకు సంబంధించిన సిబ్బందితో పాటు గుడ్లవల్లేరు మండల ఈసీ సభ్యులు, వీవోలకు ఈ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవ్య మండల సమాఖ్య వారు గుడ్లవల్లేరు మండలంలో విస్తరాకుల తయారీ, టిఫిన్ ప్లేట్స్, కప్స్ తయారు చేసే విధంగా బిజినెస్ ప్లాన్ తయారు చేశారు. దానిలో భాగంగా ప్రస్తుతం మండల సమాఖ్య ఆదాయాలు, ఖర్చులు, ఆస్తి, అప్పులు పట్టిక గత రెండు సంవత్సరాలకు సంబంధించిన ప్లాన్ తయారు చేశారు. అలాగే రాబోవు మూడు సంవత్సరాలకు సంబంధించి ఆదాయ, ఖర్చులు, ఆస్తి, అప్పులు పట్టిక ఎలా తయారు చేసుకోవాలో శిక్షణ ఇచ్చారు. దీని ప్రకారము మిగిలిన ఏడు మోడల్ మండల సమాఖ్య వారు అభివద్ధి ప్రణాళికలు ఈ నెల 24నుంచి 27వ తేదీ వరకు నిర్వహించాలని చెప్పారు. దీని వలన రాబోయే రోజుల్లో అన్ని మండల సమస్యలు సుస్థిరమైన అభివద్ధి సాధించి సంస్థలు బలోపేతమై సమర్థవంతంగా ఆర్థికంగా కొనసాగుతాయని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సత్యభామ, ఏపీఎం పాండురంగ ప్రసాద్ వివరించారు. దీని వలన పేద మహిళలకు జీవనోపాధి కలుగుతుందన్నారు. గ్రామ సంఘాలు, మండల సమైఖ్యలు అన్నీ వ్యాపార దక్పథంతో పనిచేయాలని సూచించారు. దీనికి సంబంధించిన ఎటువంటి అంశంపైన అయినా... శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల ఏపీఎంలు, సీసీలు, ఎల్‌సీ సీసీలు, అకౌంటెంట్లు, మండల సమాఖ్య కమిటీలు, మండల సమాఖ్య ఈసీ సభ్యులు, వీవోఏలు పాల్గొన్నారు.

## వైవిధ్యభరితమైన టెక్నాలజీ ఫండ్‌ను ఆవిష్కరించిన ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ తమ ఎల్ఐసి ఎంఎఫ్ టెక్నాలజీ ఫండ్‌ను తీసుకువచ్చినట్లు వెల్లడించింది. ఇది సాంప్రదాయ ఐటి సేవలకు మించి భారతదేశ విస్తరిస్తున్న సాంకేతిక రంగాన్ని సమగ్రంగా అన్వేషించటానికి రూపొందించబడిన ఒక థీమాటిక్ ఈక్విటీ పథకం. కొత్త ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) ఈ నెల 20న తెరవబడి, మార్చి 6న మూసివేయబడింది. ఈ ఫండ్ కొనసాగుతున్న సబ్‌స్క్రిప్షన్, రిడెంప్షన్ కోసం మార్చి 19న తిరిగి తెరవబడుతుంది. ఈ ఫండ్ ను కరణ్ దోషి, జైప్రకాష్ తోష్నివాల్ సంయుక్తంగా నిర్వహిస్తారు. బిఎస్ఈ టెక్ టోటల్ రిటర్న్ ఇండెక్స్ (టిఆర్ఐ)కి అనుగుణంగా బెంచ్‌మార్క్ చేయబడుతుంది. సాంప్రదాయ ఐటీ-కేంద్రీకృత ఆఫర్‌లకు భిన్నంగా, ఎల్ఐసి ఎంఎఫ్ టెక్నాలజీ ఫండ్ సెమీకండక్టర్-అనుసంధానిత కంపెనీలు, డేటా సెంటర్ ఆపరేటర్లు, డిజిటల్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, ఇంటర్నెట్ వ్యాపారాలు, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఎంటర్‌ప్రైజెస్‌తో సహా విస్తృత శ్రేణి టెక్నాలజీ ఆధారిత రంగాలలో మూలధనాన్ని కేటాయించడం లక్ష్యంగా పెట్టుకుందని ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్.కె. ఝా వెల్లడించారు.

## కృతి సనన్, అభిషేక్ శర్మలతో కోల్గేట్ ప్రచారం




**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ ఓరల్ కేర్ సంస్థ కోల్గేట్ పామోలివ్ ఇండియా తన సరికొత్త ఉత్పత్తి 'కోల్గేట్ విజిబుల్ వైట్ పర్పుల్' కోసం ఒక భారీ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారంలో బాలీవుడ్ అందాల నటి కృతి సనన్, టీమ్ ఇండియా యువ క్రికెటర్ అభిషేక్ శర్మ కలిసి సందడి చేశారు. భారతదేశంలో అత్యంత ఆదరణ పొందే సినిమా, క్రికెట్ రంగాలను ఒకే వేదిక పైకి తీసుకురావడం ద్వారా, దంతాల తెలుపు అనేది కేవలం నోటి ఆరోగ్యానికి సంబంధించింది మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి రోజువారీ సౌందర్య సాధనాల్లో ఒక ముఖ్యమైన భాగమని ఈ ప్రచారం చాటిచెబుతోంది. ఈ సరికొత్త క్యాంపెయిన్ ద్వారా దంతాల మెరుపును ఒక ఆధునిక బ్యూటీ ఎసెన్షియల్‌గా మారుస్తూ, ఆత్మవిశ్వాసంతో కూడిన చిరునవ్వు ప్రాధాన్యతను వీరు వివరించారు. ఈ ప్రచారంలో ప్రధాన ఆకర్షణ అయిన కోల్గేట్ విజిబుల్ వైట్ పర్పుల్, తన ప్రత్యేకమైన రంగుతో ఇప్పటికే ఇంటర్నెట్‌లో సెన్సేషన్‌గా మారింది. ఇది కలర్ థియరీ ఆధారంగా పనిచేస్తూ దంతాలపై ఉండే పసుపు రంగును పోగొట్టి, పళ్లు తెల్లగా మెరిసేలా చేస్తుంది. సౌందర్య సాధనాల రంగంలో ఈ టెక్నాలజీ ఇప్పటికే బాగా ప్రాచుర్యం పొందింది.

## ఇంటింటికీ చెత్త సేకరణ



**గుడ్లవల్లేరు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి పరిధిలోని ఇంటింటికీ చెత్త నిర్వహణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ పవన్‌కుమార్ తెలిపారు. నిత్య కార్యక్రమంలో భాగంగా గురువారం కూడా ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విధిగా ఈ చెత్త సేకరణతో ప్రజలు ఆరోగ్యంతో ఉంటారని చెప్పారు.

# నిబంధనల మేరకు జర్నలిస్టులకు అక్రెడిటేషన్





**జీవోఎంఎస్ నెం.84 ప్రకారం జిల్లాలో**

**తొలి విడత 742 కార్డుల జారీ**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలను అనుసరించి జిల్లాలో అర్హత ప్రమాణాలున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని, తొలి విడత 742 కార్డులను జారీచేసి, పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ) ఛైర్మన్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ఏపీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ గురువారం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు మంజూరైన అక్రెడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితి పూర్తయినందున నూతన అక్రెడిటేషన్ కార్డుల మంజూరుకు జీవోఎంఎస్ నెం.84లోని నిబంధనలు, మార్గదర్శకాల మేరకు జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అక్రెడిటేషన్ కార్డుల కోసం జర్నలిస్టులు చేసుకున్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తొలి విడతగా 742 అక్రెడిటేషన్ కార్డులు జారీకి డీఎంఏసీ ఆమోదం తెలిపిందన్నారు. అక్రెడిటేషన్ మంజూరైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని 2027, డిసెంబర్ వరకు అమల్లో ఉంటాయన్నారు. ప్రతి దరఖాస్తును నిష్పాక్షికంగా పారదర్శకంగా పరిశీలించి, అర్హత ఉన్న వారికి కార్డులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన దరఖాస్తులను కూడా పరిశీలించి త్వరలోనే తదుపరి విడతలో కార్డులు జారీచేస్తామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమైందన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వ యంత్రాంగానికి సూచనలు సలహాలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో పారదర్శకమైన సేవలు అందించడంలో సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. అక్రెడిటేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఆడియో విజువల్ పర్యవేక్షకులు వి.వి.ప్రసాద్, డీమ్యాక్ సభ్యులు, ఉప కార్మిక కమిషనర్ జి.ధనలక్ష్మి, పి.నాగమల్లేశ్వరరావు, కలిమిశ్రీ, యామినేని వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ, పశుగణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** మండలంలోని మూలపాడు పశువైద్యశాలలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మూలపాడు, త్రిలోచనపురం గ్రామం నుండి రైతులు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొత్తం 35 మంది రైతులు పాల్గొనగా,45 లేగ దూడలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. రైతులు తమ దూడలను ప్రదర్శనకు తీసుకువచ్చి వాటి పెంపకం, పోషణ విధానాలను వివరించారు. దూడల ఆరోగ్యం, విషయాలు తెలుసుకున్నారు. శరీర నిర్మాణం, పెంపక విధానాల ఆధారంగా పరిశీలన నిర్వహించబడింది. కార్యక్రమాన్ని పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణ అధికారి, గన్నవరం వారు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా నందిగామ ఉప సంచాలకులు మోసెస్ వెస్లీ నందిగామ సహాయ సంచాలకులు కృష్ణమూర్తి, ఇబ్రహీంపట్నం ప్రాంతీయ పశువైద్య సహాయ సంచాలకులు శ్రీనివాస్ రావు అల్లూరు పశువైద్యులు మోహన్ కిషోర్, మూలపాడు పశువైద్యురాలు శైలు మాధురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు లేగ దూడల సంరక్షణలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచించారు. సమతుల్య ఆహారం,సమయానికి టీకాలు,పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ద్వారా దూడల ఆరోగ్యం మెరుగుపడుతుం దని తెలిపారు. పశుసంవర్ధక రంగ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రైతులకు దూడల పెంపకంపై అవగాహన కల్పించడంతో పాటు ఉత్తమ దూడల ఎంపికపై నిపుణులు సూచనలు అం దించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరికీ ప్రోత్సాహక బహుమ తులు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమం రైతులలో మంచి స్పందన పొందడంతో పాటు పశుసంవర్ధక రంగ అభివృద్ధికి దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.

## గుమ్మడిదుర్రులో ఎస్సీ స్మశాన వాటిక స్థల కేటాయింపుపై కదిలిన యంత్రాంగం

- ఎస్సీ కులస్తులతో ఎమ్మార్వో సమావేశం
- త్వరితగతిన స్మశాన వాటికకు స్థలం కేటాయించేలా స్థల సేకరణ చేపడతామని హామీ
- ఎమ్మార్వోకు కృతజ్ఞతలు తెలిపిన గుమ్మడిదుర్రు గ్రామస్తులు



(నక్కా వెంకట్, ఎన్టీఆర్ జిల్లా బ్యూరో చీఫ్, మేజర్ న్యూస్)

ఒకటి కాదు రెండు ఏళ్ళు కాదు ఎన్నో ఏళ్ళుగా పోరాటం... ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదుర్రు గ్రామస్తులు గడపతొక్కని ప్రజా ప్రతినిధి ఇళ్ళు లేదు.... ఎన్నికలు ఎప్పుడొచ్చినా మీకు ఎస్సీ స్మశాన వాటిక మంజూరు చేస్తామని లబ్ది పొంది తీరా ఎన్నికలై గెలిచిన తర్వాత స్మశాన వాటిక ఊసే ఎత్తని వైనం కనిపిస్తు వస్తోంది. దీంతో గుమ్మడిదుర్రు గ్రామస్తులు కదం తొక్కారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశాను కలిసి గుమ్మడిదుర్రు గ్రామంలో స్మశాన వాటికలో ఎవరైనైనా ఖననం చేయాలంటే ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. దీంతో స్పందించిన కలెక్టర్ లక్ష్మీశా విచారణకు ఆదేశాంచారు. ఇన్నేళ్ళుగా స్థల సేకరణ ఎందుకు చేయలేదని, దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. దీంతో రంగంలోని దిగిన స్థానిక ఎమ్మార్వో శాంతి లక్ష్మి గుమ్మడిదుర్రు గ్రామస్తులను పిలిచారు. ఎమ్మార్వో పిలుపుతో కార్యాలయంకు వెళ్ళిన గుమ్మడిదుర్రు గ్రామస్తులు స్మశాన వాటికలో జరుగుతున్న ఇబ్బందులను ఎమ్మార్వోకు వివరించారు. దీంతో ఎమ్మార్వో స్పందిస్తూ గుమ్మడిదుర్రు గ్రామంలో స్థల సేకరణ కేటాయింపు అంశంపై సర్వే చేపడతామని ఎక్కడ స్థలం ఉందో పూర్తిస్థాయిలో విచారణ జరిపి స్మశాన వాటికకు స్థలం కేటాయించేలా చూస్తామని హామీ ఇవ్వడంతో గుమ్మడిదుర్రు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. త్వరతిగతిన పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదుర్రు గ్రామంలో స్మశాన వాటికకు సంబంధించి ఎమ్మార్వోపై ప్రసంశల వర్షం కురిపిస్తున్నారు గుమ్మడిదుర్రు గ్రామస్తులు. ఎమ్మార్వోను కలిసిన వారిలో నేటి దినపత్రిక సూర్య ఎన్టీఆర్ - కృష్ణాజిల్లా బ్యూరో చీఫ్ ఎన్.వెంకట్, గ్రామస్తులు ఆలూరి శ్రీను తదితరులు ఉన్నారు.





## విద్యాంజలి 2.0 అవగాహన సదస్సు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నోబుల్ కళాశాల మచిలీపట్నంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో విద్యాంజలి 2.0 పై ఒకరోజు అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు-2, మండలానికి ఒక క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఒక ఎస్ఎంసి చైర్మన్, ఎన్జీవోలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణాజిల్లా కలెక్టర్ డి కె బాలాజీ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాంజలి 2.0 పాఠశాలల బలోపేతానికి మంచి కార్యక్రమము అని, వాలంటీరులుగా సర్వీసును ఎవరైనా ఇవ్వాలనుకుంటే విద్యాంజలి 2.0 వెబ్సైట్‌లో నమోదు చేసుకొవాలి అని సూచించారు. గ్యారెంటీ ఎఫ్ ఎల్ ఎన్ బలోపేతానికి ప్రధానోపాధ్యాయులు పాఠశాల పరిధిలోని విద్యావేత్తలను, పూర్వ విద్యార్థులను సమీకరించి, వారితో వెనుకబడిన విద్యార్థులకు అదనపు శిక్షణను ఇప్పించినట్లయితే వారు కూడా మిగిలిన విద్యార్థుల లాగా ఎఫ్ ఎల్ ఎన్ తేలికగా అధిగమిస్తారు అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖధికారి యు వి సుబ్బారావు మాట్లాడుతూ పాఠశాలల్లో ముఖ్య అవసరాలను మొదట ప్రధానోపాధ్యాయులు గుర్తించి వాటిని విద్యాంజలి 2.0 సైట్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్ కుమిదినీ సింగ్ మాట్లాడుతూ మొదట జిల్లాలోని అన్ని పాఠశాలలు విద్యాంజలి 2.0 లో రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరల్ ఆఫీసర్స్ శ్యామ్ సుందర్, రమేష్, రామకృష్ణ, నగేష్,పద్మజ పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999